తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం | సూర్యాపేట | యాదాద్రి భువనగిరి

సోమవారం 08 డిసెంబర్ 2025 | పేజీలు : 8

Follow :




## గ్రామపంచాయతీ ఎన్నికల అవగాహన సదస్సు

○ శాంతియుతంగా ఎన్నికల నిర్వహించుకోవాలి

○ దేవరకొండ డిఎస్పి ఎం.వి శ్రీనివాస్ రావు




**మర్రిగూడ, డిసెంబర్, 7(జనంసాక్షి):** ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలి అని దేవరకొండ డిఎస్పి ఎం.వి శ్రీనివాస్ రావు అన్నారు, ఆదివారం మర్రిగూడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో గ్రామపంచాయతీ ఎన్నికలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని కల్పించారు. సందర్భంగా దేవరకొండ డిఎస్పి ఎం.వి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని కోరారు.ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకొని బాధ్యత ఉండాలని ఈ అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామ ప్రజలు బాధ్యత తీసుకొని సహకరించాలని కోరారు. ప్రతీ ఓటరు తమ బాధ్యతగా ఓటు హక్కు వినియోగించుకోవడంతో పాటు శాంతి భద్రతలకు విగాథం కలగకుండా చూడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి సీఐ దూది రాజు, మర్రిగూడ ఎస్ఐ మునగాల కృష్ణారెడ్డి మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మేకల తండా లో కాంగ్రెస్ సర్పంచి అభ్యర్థి బానోత్ లక్ష్మి విస్తృత ప్రచారం



**తిరుమలాయపాలెం,డిసెంబర్ 7 (జనంసాక్షి) :** మంత్రి పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి గ్రామ సహాయం నరేష్ రెడ్డి ఆశీస్సులతో మేకల తండా గ్రామపంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థిగా బానోత్ లక్ష్మి పోటీ చేస్తూ గ్రామంలో విస్తృత ప్రచారం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇన్చార్జి తంబూరి దయాకర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు స్థానిక బీరోలు సొసైటీ చైర్మన్ రామ సహాయం నరేష్ రెడ్డి, సూచన మేరకు మేకల తండా గ్రామపంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని మేకల తండా కుక్కల తండా గ్రామ ప్రజలంతా తమ అమూల్యమైన ఓటును కాంగ్రెస్ అభ్యర్థి అయిన నాకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి గ్రామ అభివృద్ధికి పాటుపడాలని ఆయన కోరారు. రాష్ట్రంలో ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి ని చూసి ఓటు వేయాలని ఆయన తెలిపారు.



## రావికంపాడులో విచిత్ర పోత్తు

**చంద్రుగొండ, డిసెంబర్ 7( జనం సాక్షి ):** రావికంపాడులోపొన్నేబోయిన బిక్షమయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్, బీర్ ఎస్ పార్టీ నాయకుడు భూపతి రమేష్ ఆధ్వర్యంలో బలపరిచిన పొట్టు బానోతు సుగుణ, అదే అభ్యర్థికి టిడిపి కూడా బలపరచడం జరిగింది ఆదివారం ప్రచారం ప్రారంభించారు. పాత కాంగ్రెస్ కొత్త కాంగ్రెస్ అని రెండు వర్గాలుగా మారి వారు బలపరిచిన అభ్యర్థులను నిలపటం విశేషం. మరో కాంగ్రెస్ పార్టీ బోయిన భోగి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో బలపరిచిన భూక్య సరిత బరిలో నిలవగా మండల పరిధిలోని రావికంపాడు లో పోటీరసవ్వత్రంగా మారింది.

## గ్రామాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తాను

### వర్కాల సునంద - శ్రవణ్

**చందూరు డిసెంబర్ 7 (జనంసాక్షి)** చందూరు మండల పరిధిలోని బోడంగి పర్తి గ్రామంలో బి.జె.పి, బి.ఆర్.ఎస్ పార్టీలు బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి వర్కాల సునంద-శ్రవణ్ ప్రచారంలో ముందు వరుసలో ఉన్నారు. ఆదివారం ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత 10 ఏండ్ల కే.సీ.ఆర్ బి.ఆర్.ఎస్ ప్రభుత్వం లో మునుగోడు మాజీ శాసనసభ్యులు కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సహకారంతో బోడంగిపర్తి నుంచి చొల్లేడు వరకు 3 కోట్ల 25 లక్షలు,బోడంగిపర్తి నుండి పుల్లెంల వరకు 2 కోట్ల 75 లక్షలతో బీ.టీ రోడ్డు గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించామన్నారు. గ్రామంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి వివిధ రకాల సంక్షేమ పథకాలతో పాటు 65 లక్షలు సి.సి రోడ్లు, 15 లక్షల అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, కోటి యాభై లక్షల చెక్ డ్యాం వంటి అభివృద్ధి పనులను పూర్తి చేశామన్నారు. అలాగే 20 లక్షల రూపాయల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు చేయించామని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి కావసున్న ఆసుపత్రి నిర్మాణ పనులు చేపట్టలేని, గ్రామంలో మేము చేసిన అభివృద్ధి తప్ప ఈ రెండు సంవత్సరాలలో కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క రూపాయి తెచ్చిందో చెప్పి ఓటు అడగాలన్నారు. కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు గెలిపిస్తే ఏమి నిధులు తెస్తారని ఎద్దేవా చేశారు. గ్రామం అభివృద్ధి చేయాలంటే ప్రభుత్వం మరియు ఎమ్మెల్యే ఉండనక్కర్లేదని గ్రామానికి ప్రభుత్వం నుండి వచ్చే నిధుల కోసం అధికారం ఉన్నా లేకున్నా కొట్లాడి తెప్పిస్తామన్నారు. గ్రామపంచాయతీకి వచ్చే నిధులు అధికార పార్టీ ఉందా లేకున్నా అందరికీ వస్తాయని తెలిపారు. సేవ చేయాలనే దృఢ సంకల్పంతో పాటు గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని, రిమోట్ గుర్తుతో మీ ముందుకు వస్తున్నానని మీరు ఓటు వేసే బ్యాలెట్ పత్రంలో వరస సంఖ్య 6 పై మీ అమూల్యమైన ఓటును వేసి నన్ను ఆశీర్వదించాలని కోరారు.



## ఆమలూరు సర్పంచ్ బరిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేకల రమణ సత్యనారాయణ యాదవ్



**గుర్రంపోడు:డిసెంబర్ 07(జనంసాక్షి)** నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండల పరిధిలోని ఆమలూరు గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా మేకల రమణ సత్యనారాయణ యాదవ్ సర్పంచ్ ఎన్నికల బరిలో ఉన్నారు. డిసెంబర్ 17వ తేదీన జరగనున్న గ్రామ పంచాయతీ మూడో విడత ఎన్నికలలో గుర్రంపోడు మండలం ఆమలూరు గ్రామ పంచాయతీ నుండి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా ఆమలూరు గ్రామానికి చెందిన మేకల రమణ సత్యనారాయణ యాదవ్ గ్రామ సర్పంచ్ గా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఆమలూరు గ్రామానికి చెందిన మేకల సత్యనారాయణ యాదవ్ గ్రామంలో అందరితో కలివిడిగా ఉంటూ గ్రామంలోని ప్రజలందరితో కలిసి ముందుకు వెళుతున్నాడు. తమకు ఒకసారి గ్రామ ప్రజలు ఆశీర్వదించి అవకాశం ఇస్తే గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని ఆమలూరులో గతంలో నిలిచిపోయిన అభివృద్ధి కార్యక్రమాలను అదేవిధంగా కొత్తగా చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడానికి కృషి చేస్తానని ఆదివారం మీడియా సమావేశంలో తెలిపారు.కావున ఆమలూరు గ్రామ ఓటర్లు అందరూ తమకు అవకాశం ఇచ్చి సర్పంచ్ గా ఆశీర్వదించినట్లయితే ఆమలూరు గ్రామ అభివృద్ధి కోసం ఎల్లవేళలా ముందుండి కృషి చేస్తానని తెలియజేశారు.

## ప్రచారంలో దూసుకెళ్తున్న బిఆర్ఎస్

### పార్టీ బలపరిచిన జంకు తండా గ్రామ సర్పంచ్ అభ్యర్థి ధనావత్ పోలి సూర్య నాయక్



**మిర్యాలగూడ, డిసెంబర్ 7 (జనంసాక్షి)** ఈ వారం రోజులు బాగా కష్టపడి ఇంటింటికి ప్రచారం చేసి, మనం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించి జంకు తండ గ్రామపంచాయతీలో గులాబీ జెండా ఎగురవేయాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు కోరారు. మిర్యాలగూడ మండలం జంకు తండా గ్రామపంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా ఆదివారం ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థి ధనావత్ పోలీ సూర్య నాయక్ తో కలిసి మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు గ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించి ఓటర్లను అభ్యర్థించి గ్రామ అభివృద్ధిలో సహకరించాలని కోరారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న రెండు పర్యాయాలలో గ్రామాలు అన్నీ ఎంతో సమృద్ధిగా అభివృద్ధి చెంది పారిశుద్ధ్య విషయంలో గానీ పచ్చదనం విషయంలో గాని పరిశుభ్రత విషయంలో గాని అన్ని రకాలుగా సంపూర్ణ అభివృద్ధిని చెందాయని అదే ఒరవడిని కొనసాగించాలంటే బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ధనావత్ పోలినీ అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నుంచి మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. వారినీ మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు బిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాలావత్ రవీందర్ నాయక్, బిక్షా నాయక్, రాజ్ కుమార్ నాయక్, శ్రీను నాయక్, సురేష్ నాయక్ ,మాజీ వార్డు మెంబర్లు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, మహిళలు తదితరులు ఉన్నారు.



# అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**రామన్నపేట, డిసెంబర్ 7 (జనంసాక్షి):** మండలంలోని బోగారం గ్రామంలో శ్రీహరి పుత్ర అయ్యప్ప స్వామి సన్నిధానంలో తెలుసూరి మల్లేష్ గురు స్వామి పెద్ద కుమారుడు మని చరణ్ తేజ్ జన్మదిన సందర్భంగా అయ్యప్ప స్వామి మాలాధారులకు అన్న ప్రసాద కార్యక్రమం, సన్నిధానంలో మహా పడిపూజ కార్యక్రమం రుద్రాల గోపాల్ గురుస్వామి కరకములచే అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప దీక్షాపరులకు భక్త బృందానికి స్వామివారి తీర్థ ప్రసాదములు ఇచ్చి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మల్లేష్ గురుస్వామి మాట్లాడుతూ మానసిక ప్రశాంతత కేవలం దైవ సన్నిధిలో మాత్రమే దొరుకుతుందని ఈ రకంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రతి గ్రామంలో ప్రతిచోట నిర్వహించాలని భక్తి మార్గంలో సన్మార్గం దొరుకుతుందని ఈ సందర్భంగా అన్నారు, వీరి వెంట సన్నిధాన పీఠాధిపతి కడారి మల్లేష్ గురుస్వామి, గంట్ల రామ్ రెడ్డి గురుస్వామి, నేరటి మల్లేష్ గురు స్వామి, గుర్రం ముత్తయ్య గురుస్వామి, కడారి గణేష్ గురు స్వామి, తెలుసూరి వరుణ్ తేజ్ మణికంఠ స్వామి, కడారి పాపయ్య స్వామి కడారి సాయి శంకర్ స్వామి సన్నిధాన అయ్యప్ప దీక్షాపరులు మండలంలోని పలు గ్రామాల దీక్షాపరులు పాల్గొని విజయవంతం చేశారు.



# కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి

○పదేండ్లలో ప్రగతి పథంలో దేవరకొండ నియోజకవర్గం ○ముఖ్యమంత్రి మాట్లాడే తీరు ఆక్షేపనీయం ○సర్పంచ్ ఎన్నికల ప్రచారం కోసం వచ్చిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ○రెండు సంవత్సరాలలో దేవరకొండకు చేసిన అభివృద్ధి శూన్యం ○బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధి ○రమావత్ రవీంద్ర కుమార్ బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు



**దేవరకొండ, డిసెంబర్ 07 (జనం సాక్షి)** కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిందని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం దేవరకొండ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదేండ్లలో ప్రగతి పథంలో దేవరకొండ నియోజకవర్గం అని ఆయన గుర్తుచేశారు. ముఖ్యమంత్రి మాట్లాడే తీరు ఆక్షేపనీయమని అన్నారు. సర్పంచ్ ఎన్నికల ప్రచారం కోసం వచ్చిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని తెలిపారు. రెండు సంవత్సరాలలో దేవరకొండకు చేసిన అభివృద్ధి శూన్యమని, బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే నియోజకవర్గం అభివృద్ధి చెందిందని తెలిపారు. ఎన్నికల సమయంలో నియోజకవర్గంలో రోడ్ల కోసం 600కోట్లు మంజూరు చేయడం జరిగిందని,బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మంజూరు అయిన రోడ్లు పూర్తి చేస్తే చాలని అన్నారు. రెండేళ్లుగా కేసీఆర్ మీద, బిఆర్ఎస్ పార్టీ మీద పడి ఏడ్వడం తప్ప నువ్వు చేసిందే ముందని,విజయోత్సవాలు అంటూ విచ్చలవిడిగా తిరుగుతూ, వికృతంగా మాట్లాడటం వల్ల చేయనివి చేసినట్లు అయిపోవునని అన్నారు. అబద్దాలు ప్రచారం చేసినంత మాత్రాన, వాస్తవాలు మరుగున పడిపోవు. కేసీఆర్ అందించిన సంక్షేమ ఫలాలు ప్రజలు మరిచిపోరని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని పచ్చి అబద్ధం చెబుతున్న రేవంత్ రెడ్డి. 6,47,479 రేషన్ కార్డులు మంజూరు చేసింది అబద్ధమా అని అన్నారు. గతంలో కార్డు మీద నాలుగు కేజీల బియ్యం మాత్రమే ఇస్తే, బీఆర్ఎస్ ప్రభుత్వం దాన్ని ఆరు కేజీలకు పెంచి, కుటుంబంలో ఎంత మంది ఉంటే అంత మందికి ఇచ్చింది అబద్ధమా? అని ఆయన అన్నారు.నల్లగొండ ప్రజల మీద కక్ష కట్టింది ఎవరు, ఎస్ ఎల్ బీ సీ ప్రాజెక్టును నెవర్ ఎండింగ్ ప్రాజెక్టుగా డిజైన్ చేసింది ఎవరు? ప్రాజెక్టును పడావు పెట్టింది ఎవరు అని ఆయన అడిగారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ. 3892 కోట్లు ఖర్చు చేసి, 11.48 కిలోమీటర్ల సొరంగం పనులు పూర్తి చేసింది నిజం కాదా అని ఆయన అన్నారు.అనాలోచి నిర్ణయాల వల్ల, మీ నిర్లక్ష్యం వల్ల, మీ దుందుడుకు చర్యల వల్ల ఇవాళ ఎస్ ఎల్ బీ సీని త్రిశంకు స్వర్గంలో పడేసింది మీరు కాదా?,ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా, ఎలాంటి స్టడీ నిర్వహించకుండా 8 మంది అమాయకుల ప్రాణాలను బలి కొన్నది మీరు కాదా? ,రెండేళ్లలో కొత్తగా ఒక్క ఎకరాకు నీళ్ళు ఇవ్వని నువ్వు ఇరిగేషన్ గురించి మాట్లాడితే ప్రజలకు ఇరిటేషన్ కలుగుతుంది అని ఆయన అన్నారు.అక్రమంగా కృష్ణా నీళ్లను ఏపీ తరలించుకుపోతుంటే, అక్రమ ప్రాజెక్టులకు డీపీఆర్ లు తయారు చేస్తుంటే అడ్డుకోలేని రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్ మీద పడి ఏడుస్తున్నడు అని అన్నారు.కనీసం ఎస్ ఎల్బీసీ సొరంగంలో చిక్కుకున్న శవాలను కూడా ఇప్పటికీ బయటకు తీయలేదని అన్నారు.రోమ్ తగలబడుతుంటే, ఫిడేల్ వాయించినట్లు.. అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే..నువ్వు మాత్రం పాలన గాలికి వదిలి ఫుట్ బాల్ ఆడుతున్నవు ఆటలాడటంపై ఉన్న శ్రద్ధ నీకు ప్రజా సమస్యల మీద, పరిపాలన మీద లేక పోవడం సిగ్గుచేటు అని ఆయన అన్నారు. నువ్వు రాష్ట్రానికి ముఖ్యమంత్రివా లేక ప్రపంచ ఆటగాడివా అని ఆయన అన్నారు.నీ మోసాన్ని అన్ని వర్గాల ప్రజలు గుర్తించారు. నీ చేతగాని పాలనను అన్ని వర్గాల ప్రజలు అసహ్యించుకుంటున్నరు.నీ స్కాంల పాలనను ప్రతి ఒక్కరూ ఛీ కొడుతున్నరు అని ఆయన తెలిపారు.అందిన కాడికి దోచుకోవడం, అందరు కలిసి పంచుకోవడం ఇదే కదా మీ ప్రభుత్వం చేసింది అని ఆయన అడిగారు.ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయలేని చేతగాని సర్కారు మీది అని ఆయన అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి , వెల్లుగూరి వల్లపు రెడ్డి, రమావత్ దాస్రు నాయక్ , బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు,బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ , మకాం చంద్రమౌళి, తోటకూరి పరమేష్, జనీబాబ,పాత్లవత్ లక్ష్మణ్,బాబా, పొట్ట మధు, జమీర్ బాబా, చాట్ల రాములు, గండూరు లక్ష్మణ్, శ్రీరాములు,తదితరులు ఉన్నారు.

# ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామాభివృద్ధి కోసం కృషి చేస్తా

## గ్రామ సర్పంచ్ అభ్యర్థి గాడుదుల లింగరాజు



**నూతనకల్ డిసెంబర్ 7 (జనంసాక్షి)** గ్రామ ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఎర్రబాడు సర్పంచ్ అభ్యర్థి గాడిదల లింగరాజు అన్నారు. ఆదివారం గ్రామంలో కత్తెర గుర్తుకు ఓటేసి తనని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సందర్భంగా గ్రామంలోని మహిళలు యువకులు వృద్ధులు పెద్ద ఎత్తున మద్దతు పలుకుతూ ఆశీర్వదించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సమస్యల పట్ల తనకు పూర్తి అవగాహన ఉందని అన్నారు, ప్రజలు తనను గెలిపిస్తే గ్రామం లో ఇంకా పరిష్కారం కావాల్సిన సమస్యలు ఎన్నో ఉన్నాయని, వాటిని అధికారులతో చర్చించి ప్రజల సహకారంతో ముందుకు సాగుతానని అన్నారు, గ్రామ అభివృద్ధి కోసం చేపట్టబోయే కార్యక్రమలు గ్రామ రహదారులు,శుద్ధి చేసిన తాగునీటి సరఫర,పేద కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ఉండేలా చుడటం, యువతకు ఉపాధి అవకాశాలు. క్రీడా మౌలిక వసతులు, పాఠశాల, అంగన్వాడీల అభివృద్ధి, మహిళల శ్రేయస్సు కోసం ప్రత్యేక చర్యలు తిసుకునేల కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



కొండమల్లేపల్లి మండల కేంద్రంలో శ్రీ సీతారామచంద్రమౌళీశ్వర అయ్యప్ప స్వామి దేవాలయంలో మండల పూజ మహోత్సవం గత రెండు రోజులపాటు కన్నుల పండుగగా ఘనంగా నిర్వహించారు. శనివారం రోజున ప్రత్యేక పూజలు నిర్వహించి రాత్రి పదునెట్టంబడి మహా పడిపూజను అయ్యప్ప స్వాములు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దేవాలయ ప్రాంగణమంతా అయ్యప్పశరణు ఘోషతో మార్మోగింది.18 మెట్లపై పూలు పండ్లు కళాశాల ఉంచి జ్యోతులు వెలిగించారు. పడిపూజ కార్యక్రమానికి అయ్యప్ప మాలధారులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం హాజరైన భక్తులకు అల్పాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి చిట్టెడి ప్రభాకర్ రెడ్డి, పూజారులు పాల గణపతి శర్మ, సదాశివశర్మ, దేరం జయప్రకాష్ శర్మ, ఘంటసాల శివప్రసాద్ శర్మ, దేరం దృత్విక్ శర్మ, అయ్యప్ప స్వాములు, భక్తులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల
రంగనాయకులగుట్ట,భద్రాచలం,1975 to 1982 Batch

**భద్రాచలం డిసెంబర్ 07 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలోని పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 1975- 1982 బ్యాచ్ విద్యార్థులు ఎస్ ఆర్ ఎస్ ఏ యు పి స్కూల్ (గుట్ట మీద స్కూలు) లో ఆదివారం ఉదయం 9 గంటలకు అందరూ ఆత్మీయంగా కలుసుకుని గ్రూపు ఫోటో దిగి చిన్ననాటి జ్ఞాపకాలని నెమరు వేసుకున్నారు. అనంతరం రాజుపేట లోని పాకాల దుర్గాప్రసాద్ తోటలో గేమ్స్ నిర్వహించుకుని ఆత్మీయంగా ఉల్లాసంగా రోజంతా గడిపారు. కొడాలి శ్రీనివాసన్, బాబ్జి, కుంచాల రమేష్, తాతినేని శ్రీనివాసరావు, పలివెల రమేష్, శ్రీనివాస్, రాజు, బచ్చు విజయ్, చక్కా సాయి, రాము, పసుపులేటి సత్తిపండు, బాబి, గుబ్బల వెంకటేశ్వర్లు, సజ్జ అనిత, రమాదేవి, ఇందిరా, గీత, పూర్వ విద్యార్థులు సుమారు 50 మంది పాల్గొని వారి మధుర జ్ఞాపకాలను పంచుకున్నారు. ఈ సమావేశం లో గుట్ట మీద స్కూల్ అభివృద్ధి చేయాలని వీరందరూ కలిసికట్టుగా నిర్ణయించుకున్నారు.

## తుంగతుర్తిలో 30 ఏళ్ల దొరల పాలలను చరమ గీతం పాడాలి

### టిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి, తడకమళ్ల రవికుమార్



**తుంగతుర్తి డిసెంబర్ 7 (జనంసాక్షి)**
తుంగతుర్తిలో గత 30 సంవత్సరాలుగా కొనసాగుతున్న దొరల పాలనకు వ్యతిరేకంగా ప్రజలు ఓటు అనే ఆయుధంతో తీర్పు చెప్పాలని టిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి తడకమల్ల రవికుమార్ అన్నారు, ఆదివారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామాభివృద్ధికి పాటుపడతానని అన్నారు. గ్రామ సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని అన్నారు, ప్రచారంలో భాగంగా గ్రామంలో ప్రతి వీధిలో అనేక సమస్యలు ఉన్నాయని ప్రజలు తనకు చెబుతున్నారని అన్నారు, గత 30 సంవత్సరాలుగా తుంగతుర్తి గ్రామం దొరల పరిపాలనలో అభివృద్ధికి నోచుకోవడం లేదని అన్నారు. టిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి మీ ముందుకు వస్తున్నానని ప్రజలు ఆశీర్వదించి ఫుట్ బాల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్ గౌడ్, గోపగాని రమేష్ , గునిగంటి సంతోష్, బొంకూరి శ్యాంసుందర్, తడకమళ్ల రాజు, బొజ్జ సాయికిరణ్ ,బొంకూరి మల్లేష్, వెంకన్న, రమేష్, అనిల్ , వెంకటేష్, మధు, సాయి, గోపి, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ హయాంలో ప్రతి ఇంటికి చేరిన

# సంక్షేమ పథకాలు

### త్రిపురారంలో బీఆర్ఎస్ శక్తి ప్రదర్శన..

### 11,14వ వార్డుల్లో ప్రచారం..

### 30 మంది కాంగ్రెస్ కార్యకర్తలు చేరిక..

**హాలియా, డిసెంబర్ 7 జనంసాక్షి:**
త్రిపురారం మండల కేంద్రంలోని 11, 12, 13, 14వ వార్డుల్లో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం ఆదివారం జోరుగా జరిగింది. త్రిపురారం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బీఆర్ఎస్ బలపరిచిన బైరం లక్ష్మి కృష్ణకు భారీ మెజార్టీతో గెలుపునందించాలని మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ కోరారు.ప్రచార సభ అనంతరం 11%-%14వ వార్డులకు చెందిన 30 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. చేరికల సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి స్వాగతం పలికిన నోముల భగత్ కుమార్ టీఆర్ఎస్ హయంలో అమలు చేసిన షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి వంటి పథకాల గ్రామాల్లో డంపింగ్ యార్డ్ స్మశాన వాటికలు పచ్చదనం పరిశుభ్రత రైతుబంధు రైతు బీమా కెసిఆర్ కిట్టు కిట్టు ఆసరా పెన్షన్లు ప్రయోజనాలను వివరించారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు జంగిలి శ్రీనివాస్తో పాటు నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, జానికిరామ్ రెడ్డి, నగిరి శ్రీనివాస్, తాటికొండ పెద్ద రామయ్య, దస్తగిరి, బైరం నర్సింహా, కుమ్మరి విజయ్, తాటికొండ తిరుపతయ్య, ఆంజనేయులు, ఎల్లయ్య, బైరాం శ్రీను మరియు వార్డుల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# దమ్మపేటలో కాంగ్రెస్ కు భారీ షాక్..

- స్థానిక ఎన్నికల ముందు కారెక్కిన 45కుటుంబాలు
- కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా





**దమ్మపేట డిసెంబర్ 7 (జనంసాక్షి):**
దమ్మపేట మండలంలో కాంగ్రెస్ కి ఊహించని భారీ షాక్ తగిలింది.దమ్మపేట మండలంలోని మారప్పగూడెం పంచాయతీ,జలవాగు గ్రామంలో 45కుటుంబాలు అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.వారందరికీ కండువాలు కప్పి మెచ్చా పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మెచ్చా మాట్లాడుతూ కాంగ్రెస్ పతనం గ్రామాలనుంచి మొదలైందని.కాంగ్రెస్ పై ప్రజలకు నమ్మకం పోయిందని.పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు గులాబీ జెండా నీడకోసం ఎదురుచూస్తున్నారని. కాంగ్రెస్ ప్రభుత్వంలో పనులు చేసే పరిస్థితి కనపడడం లేదని.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో జలవాగు గ్రామానికి తారు రోడ్డు మంజూరు చేయించి 80% పనులు పూర్తి చేస్తే,రెండు సంవత్సరాలుగా తారు పొయ్యడం కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకావడం లేదని.నియోజకవర్గంలో అనేక రోడ్లు కేవలం తారు పోస్తే పూర్తవుతాయి కానీ వాటిని పట్టించుకోవడం లేదని.ప్రజలు ఎటు పోతే మాకేంటి మేము దోచుకునే పనిలో ఉన్నామని అధికార పార్టీ వాళ్ళు చిందులేస్తున్నారని సుభిక్షంగా ఉన్న గ్రామాలు నేడు విలవిలలాడుతున్నా కన్నెత్తి చూసే వారు లేరని,గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి తప్ప ఈ రెండు సంవత్సరాలుగా జరిగింది ఏమి లేదని.నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ రమేష్,ఆళ్ల జంగం,కోర్స వెంకటేష్,కోర్స శ్రీను,వారగుల్ల నాగు, మోడియం ముత్యాలరావు తదితరులు ఉన్నారు.

## తుంగతుర్తి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా, ఆశీర్వదించి గెలిపించండి

### బిజెపి సర్పంచ్ అభ్యర్థి, మల్లె పాక సాయి బాబా

**తుంగతుర్తి డిసెంబర్ 7 (జనం సాక్షి)**
తుంగతుర్తి పట్టణ ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తే పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని బిజెపి పార్టీ సర్పంచ్ అభ్యర్థి మల్లెపాక సాయిబాబా అన్నారు, ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని అన్నారు, ఇప్పటికే తుంగతుర్తి లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు ముఖ్యంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం, ఎస్ టి ఓ కార్యాలయం తో పాటు ఇతర ముఖ్య కార్యాలయాలు తిరుమలగిరి కి తరలిపోకుండా ప్రజలతో కలిసి ప్రజా ఉద్యమాలు చేసిన చరిత్ర తనకు ఉందన్నారు, తుంగతుర్తి సమస్యలపై తాను ఎన్నోసార్లు కలెక్టర్కు కూడా వినతి పత్రాలు సమర్పించానని తెలిపారు. గ్రామ అభివృద్ధి బీజేపీ గెలుపుపై ఆధారపడి ఉందని స్పష్టం చేశారు.బీజేపీ ప్రభుత్వ పథకాలు ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తామని, గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లగల శక్తి బీజేపీకి మాత్రమే ఉందని ఆయన తెలిపారు మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు ఆశీర్వాదంతో తాను గెలిస్తే గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు, గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని హామీగా మీ ముందుకు వస్తున్నానని అన్నారు అన్నారు. బీజేపీని గెలిపిస్తే గ్రామం ఎదుగుతుంది మన పిల్లల భవిష్యత్తు బలపడుతుందన్నారు. తనకు గ్రామ సమస్యలపై పూర్తి అవగాహన ఉందని తనను గెలిపిస్తే గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు



## మండలంలో బీజేపీ బోణి



**చంద్రుగొండ, డిసెంబర్ 7 (జనంసాక్షి):** మండల పరిధిలోని బెండలపాడు పంచాయతీలో ఏడవ వార్డు బిజెపిఅభ్యర్థిగా తేజవత్ బాబు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు దీంతో మండలంలో బిజెపి పార్టీ బోణి చేసింది. బిజెపి వర్గాల్లో సంబరాలు చేసుకున్నారు. ఈసందర్భగా బాబు తనను ఏకగ్రీవంగా ఎన్నుకొన్న ఏడవ వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఓటు వేసి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

### కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మారేపల్లి మల్లారెడ్డి



**రామన్నపేట, డిసెంబర్ 7 (జనంసాక్షి):** బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కొమ్మాయిగూడెం గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మారేపల్లి మల్లారెడ్డి అన్నారు. ఆదివారం వాడవాడలా తిరుగుతూ జోరుగా ప్రచారం చేపట్టారు. తప్పకుండా బ్యాట్ గుర్తుకు ఓటు వేయాలన్నారు. తనను ఆశీర్వదిస్తే అన్ని రంగాల్లో గ్రామాభివృద్ధి చేస్తానని తెలిపారు. ప్రచారంలో గ్రామాల్లోని అన్ని వర్గాల ప్రజలు, యువత, కాంగ్రెస్ కార్యకర్తలు మద్దతుగా నిలుస్తున్నారు.



## పాపాయిగూడెంలో బిఆర్ఎస్ సిపిఎం టిడిపి బలపరుస్తున్న సర్పంచ్ వార్డు సభ్యులను గెలిపించాలని విస్తృత ప్రచారం

**తిరుమలాయపాలెం, డిసెంబర్ 7 (జనంసాక్షి):** పిండిప్రోలు గ్రామపంచాయతీ బిఆర్ఎస్,టిడిపి బలపరుస్తున్న సిపిఎం సర్పంచ్ అభ్యర్థిగా పోటి చేస్తున్న కామల్ల సువార్త ను పాపాయి గూడెం లో 7, 8 వార్డులలో జాల ఉమేష్ బొడ్డు లక్ష్మీనారాయణను గెలిపించాలని విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పిండిప్రోలు గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి కామల్ల సువార్త గుర్తు ఉంగరం పై తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఓటర్లతో వారు మాట్లాడుతూ నిత్యం గ్రామ ప్రజల్లో ఉంటూ గ్రామ అభివృద్ధికి పాటుపడే పార్టీలు బలపరుస్తున్న వారికి ఓటు వేయాలి వారు ప్రజలను ఓట్లను అభ్యర్థించారు. పిండిప్రోలు పాపాయిగూడెం గ్రామాల్లో కామల్ల సువార్తకు వార్డు సభ్యులకు ప్రజలు నీరాజనం పలికారు. పిండిప్రోలు పిండిప్రోలు గ్రామపంచాయతీ బిఆర్ఎస్ సిపిఎం టిడిపి బలపరుస్తున్న సిపిఎం అభ్యర్థి కామల్ల సువార్త గెలుపు ఇప్పటికే తథ్యం అయినట్లు ప్రజల భావిస్తున్నారు.

## ఘనంగా పండగ సాయన్న వర్ధంతి



**హుజూర్ నగర్, డిసెంబర్ 7 (జనంసాక్షి):** పండగ సాయన్న ముదిరాజ్ 125 వర్ధంతిని ముదిరాజుల ఆధ్వర్యంలో హుజూర్ నగర్ పట్టణంలోని టౌన్ హాల్ నందు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పండగ సాయి అన్న సేవలు కొనియాడారు. నిజాం ప్రభుత్వం పై పండగ సాయన్న పోరాడిన వ్యక్తి. పండగ సాయన్న ముదిరాజ్ కులానికి వన్నె తెచ్చాడు. తెలంగాణ స్వతంత్ర ఉద్యమంలో పేదల కోసం ప్రజా యోధుడు తెలంగాణ రాబిన్ హుడ్ గా సుపరిచితుడు, నిజాం పాలనలో దొరల సంపదను దోచుకొని పేదల ప్రజలకు పంచిన ఘనత పండగ సాయి అన్నది అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ లు ఎక్స్ కౌన్సిలర్లు సతీష్, గోపి, సీతయ్య,రవి, మధు,కొండల్, సైదులు, శీను, సాయి, లక్ష్మణ్, నరసింహారావు, మధు, బాలు, వెంకయ్య, అప్పారావు, రాధాకృష్ణ , ముత్యాలు, కంటూ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారం ముమ్మురం చేసిన పెనుబల్లి బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి బాణోత్ పాపా



**పెనుబల్లి, డిసెంబర్ 7 (జనంసాక్షి):** పెనుబల్లి మండల కేంద్రం పెనుబల్లి గ్రామపంచాయితీ బి ఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి బాణోత్ పాప గ్రామంలోముమ్మరం గా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. పెనుబల్లి మాజీ ఎంపిటిసి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోటగిరి సుధాకర్ బాబు. ఆయన అనుచర గణం సంపూర్ణ మద్దతుతో సర్పంచ్ బరిలోకి దిగిన పాప మొదటి రోజే తన వార్డు మెంబర్లతో నామినేషన్ వేసి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు.మరోపక్క అధికార కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి తన తల్లి సామ్రాజ్యం పై ప్రత్యర్థిగా పోటీకి సిద్ధమై ఎన్నికల బరిలో దిగటం మండలంలో ఆసక్తికర ఎన్నికగా మారింది.నామీద నమ్మకం ఉంచి నన్ను గెలిపించాలని, కోటగిరి సుధాకర్ బాబు అండతో నిరంతరం గ్రామభివృద్ధికి కృషి చేస్తాను ని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ తరుపున పెనుబల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా మద్దతు ప్రకటించిన పార్టీకి, నాయకులకు, కోటగిరిసుధాకర్ బాబుకు, వారి అనుచర గణానికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

## జిపిఓ ల సంఘం జిల్లా ఉపాధ్యక్షునిగా పల్లా ప్రవీణ్ కుమార్ ఎన్నిక



**మిర్యాలగూడ, డిసెంబర్ 07,(జనంసాక్షి)** గ్రామ పాలన అధికారుల సంఘం నల్గొండ జిల్లా ఉపాధ్యక్షునిగా పల్లా ప్రవీణ్ కుమార్ ఎన్నికైనట్లు ఆ సంఘం రాష్ట్ర నాయకులు లక్ష్మల నరసింహరావు, దాసరి వీరన్న లు ఆదివారం తెలిపారు.ఈ సందర్భంగా పల్లా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతు తన ఎన్నికకు సహకరించిన జిపివో లకు కృతజ్ఞతలు తెలిపారు. జీపీవోల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టిజిఆర్ఎస్ఏ నాయకులు రామకృష్ణ ,కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ అభ్యర్థులను గెలిపించండి

### సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల కమిటీ

**టేకులపల్లి,డిసెంబర్ 7(జనంసాక్షి):** టేకులపల్లి మండలంలో బద్ధతండ, బేతంపూడి, రామచంద్రుని పేట,కొప్పురాయి గ్రామ పంచాయతీ లలో సర్పంచ్ అభ్యర్థులతో పాటు మండలంలో 13 వార్డు మెంబర్లకు పోటీ చేస్తున్నట్లు సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ నాయకులు సాగర్, జిల్లా నాయకులు కల్తి వెంకటేశ్వర్లు, డి ప్రసాద్ తెలిపారు.

బోడు గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రామచంద్రుని పేట గ్రామపంచాయతీలో సూరే సుశీల, కొప్పురాయి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కుంజ రాజు, బోడు గ్రామపంచాయతీ అభ్యర్థి కుంజ పావని, బద్దూతండా గ్రామపంచా యతీ అభ్యర్థి భూక్య హర్జా,బేతంపూడి గ్రామపంచా యతీ అభ్యర్థిగా ధరావతు హస్లీ తమ పార్టీ నుండి బరిలో ఉన్నారని, అదేవిధంగా మండలంలో 13మంది వార్డు మెంబర్లుగా పోటీలో ఉన్నారని వీరిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఎన్నికలు గిరిజనుల మధ్య,కుటుంబ సభ్యుల మధ్యనే జరుగుతున్నాయని స్వేచ్ఛగా ప్రజాస్వామ్యక పద్ధతులలో జరుపుకోవాలని వివిధ పార్టీల స్వతంత్ర పోటీదారులను కోరారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అధికార పార్టీ, పోలీస్ అధికారులే బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు.స్థానిక ఎన్నికలను కూడా లిక్కర్ వ్యాపారంగా తప్పుడు పద్ధతులలో గెలవడానికి అధికార,ప్రతిపక్ష పార్టీలు పోటీ పడుతున్నాయనీ,డబ్బు, మందు, విందులతో స్థానిక ఎన్నికలను కలుషితం చేయడానికి బూర్జువ పార్టీలు ఉరకలేస్తున్నాయనీ అన్నారు.టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు భూములు లాక్కోవడం జరిగిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆరు గ్యారెంటీలను అమలుపరచటంలో విఫలమైందని, ఈ రెండు పార్టీలు కార్పొరేట్ల వ్యాపారస్తులకు లొంగి వ్యవహా రించడం తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అభ్యర్థులను గెలిపించడం వలన.1, బోడును మండల కేంద్రంగా ఏర్పాటు కు కృషి చేయడం కోసం ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని,2, విధ్వంసకర ఓపెన్ కాస్ట్ బొగ్గు గనులను వ్యతిరకంగా పోరాడుతామని 3, దరఖాస్తు చేసుకున్న పోడు భూములన్నిటికీ పట్టాలు సాధించేంతవరకు పోరాడుతామని అన్నారు.4, మొక్కజొన్న క్వింటాకు రూ. 2400, పత్తికి రూ.8100 క్వింటాకు, వరికి 3000 మద్దతు ధర చెల్లిచాలనీ 5, గ్రామాల అభివృద్ధికి నిధులు సాధించుకోవాలని 6, పీసా ఇతర గిరిజన చట్టాల అమలుకు కోసం పోరాడతామని వారు ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఎట్టి నరసింహా రావు, నోముల భాను చందర్,భూక్య నర్సింగ్, ధరావత్ వెంకన్న ,కుంజ నరేందర్, కాళ్ల రంజిత్, పూణెం మహేశ్వరి, సమత తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి 5 లక్షలు ప్రకటించిన మాజీ సర్పంచ్ అంతటి పద్మా రమేష్ గౌడ్

**రామన్నపేట, డిసెంబర్ 7 (జనంసాక్షి):** రామన్నపేట మండలం బోగారం గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమానికి గ్రామ మాజీ సర్పంచ్ అంతటి పద్మ రమేష్ గౌడ్ హాజరై స్వామివారికి ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి గర్భగుడి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు విరాళంగా అందజేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అనంతరం తెల్సూరి మల్లేష్ గురుస్వామి కుమారుడు మనీ చరణ్ తేజ్ కు ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, మేడి కృష్ణ కాదారి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

